## క్లుప్తంగా

### భక్తిశ్రద్ధలతో భక్త మార్కండేయ జయంతి



దోమలపెంట: స్థానిక భక్తమార్కండేయ ఆలయంలో సోమవారం మార్కండేయ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో పద్మశాలీలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధ్యక్షుడు సునీంధర్, కమిటీ సభ్యుడు ఏడీఈ శ్రీనివాస్, కోటయ్య, రాము, ఉపేంద్ర, రవికుమార్, అచ్చలయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

### మార్కెట్ చైర్‌పర్సన్‌పై దాడి అప్రజాస్వామ్యం

ఉప్పునుంతల: అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బలుస అరుణపై దాడి అప్రజాస్వామ్యమని అచ్చంపేట పాలశీతలీకరణ కేంద్రం చైర్మన్ కట్టా గోపాల్‌రెడ్డి, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మార్కెట్ చైర్ పర్సన్‌పై దాడిని వారు ఖండించారు. రైతులు పండించిన వేరుశెనగ పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించపోవడంతోనే దాడి జరిగిందని ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనువాసులు, కుర్మయ్య, ఎల్లయ్యయాదవ్, సుధాకర్, మల్లయ్య, శేఖర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రానికి టీవీ వితరణ



పెద్దకొత్తపల్లి: మండలంలోని పెద్దకార్పాముల 1వ అంగన్‌వాడీ కేంద్రానికి గట్టురాయిపాకుల గ్రామానికి చెందిన యాతం భాగ్యలక్ష్మి బాలయ్య టీవీని వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా సీడీపీఓ వెంకటరమణమ్మ దాతలను అభినందించారు. కార్యక్రమంలో టీచర్ నిర్మల, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, దొండ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, ఆశాకార్యకర్త బాలమణి, యాదవ లక్ష్మీ, పద్మమ్మ, వెంకటయ్య, లింగస్వామి, శివ, శ్రీను, గణేష్ పాల్గొన్నారు.

### తహసీల్దార్‌కు వినతి



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో జటప్రోలు గ్రామానికి చెందిన పలువురు రైతులు, మహిళలు భూ సమస్య పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్ హిమబిందుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని 62 సర్వే నంబర్‌లో గల భూమిలో కొన్నేళ్లుగా కాసులో ఉన్నామని వివరించారు. 62 ఏళ్లుగా పట్టా కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. మాకు మాత్రం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లక్ష్మీ, కేశవులు, లక్ష్మమ్మ, కృష్ణవేణి, కుర్వమ్మ, బుడ్డమ్మలు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్‌కు సన్మానం

కల్వకుర్తిరూరల్: నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన మాజీ ప్రజాప్రతినిధులను సోమవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మెమెంటోలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, విజయ్‌గౌడ్, ఎంపీపీ మనోహరతో పాటు పలువురు పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని పాపగల్ మాజీ సర్పంచ్ సువర్ణబచ్చిరెడ్డి దంపతులను సోమవారం గ్రామస్తులు సన్మానించారు. సర్పంచ్‌గా గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు.

### ఘనంగా జెడ్పీ వైస్ చైర్మన్ జన్మదినం

చారకొండ: మండల జెడ్పీటీసీ, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జెడ్పీ వైస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం కొనసాగుతున్న పారిశుధ్య వారోత్సవాలు కొనసాగాయి. మండలంలోని మేడిపూర్, ఇంద్రకల్, ఆకునెల్లికుదురు, యంగంపల్లి గ్రామాల్లో ప్రత్యేకాధికారులు నర్సరీలతో పాటు మురుగు కాలువలు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయ ఆవరణలు పరిశీలించి కార్యదర్శులతో పాటు ఆశవర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు.



# బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- 14 నుంచి బుగ్గ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





స్వామివారి విగ్రహం.. బుగ్గ వేంకటేశ్వరాలయం

తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లిలో ఈ నెల 14 నుంచి నిర్వహించనున్న బుగ్గ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని రంగులు వేసి ముస్తాబు చేశారు. భక్తులకు మౌలిక వసతుల కల్పనలో నిర్వాహకులు నిమగ్నం అయ్యారు. జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలిరానున్నారు. ఈ నెల 14న స్వామి, అమ్మవార్ల ఎదుర్కోళ్ళు, 15న వారి కల్యాణం, 16న రథోత్సవం, 17న గోపోత్సవం నిర్వహించనున్నారు.

**ఆలయ ప్రాశస్త్యం..**

ఈ ఆలయ ప్రాంతంలో ఉపేంద్రపురి, నరేంద్రపురి, దేవేంద్రపురి ఋషులు తపస్సు చేసేవారని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. 500 సంవత్సరాల కిందట బుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయం కక్రలతో నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. దేవాలయాన్ని ఋషి దేవేంద్రపురి, బుగ్గ చెరువును నరేంద్రపురి, పెద్దపల్లి గ్రామాన్ని ఉపేంద్రపురి నిర్మించినట్లు ఆలయ ప్రాశస్త్యంలో ఉంది. పెద్దపల్లి గ్రామాన్ని గతంలో దేవేంద్ర పురి అనే పిలిచేవారని, కాలక్రమంలో పెద్దపల్లిగా మారింది. స్వామివారు దేవేంద్రపురికి నీకు దగ్గరలో ఉన్న బావిలో తాను ఉన్నట్లు వేంకటేశ్వస్వామి కలలోకి వచ్చి చెప్పినట్లు నానుడి. దీంతో బావి దగ్గరకు వెళ్లి చూడగా స్వామి విగ్రహాన్ని కన్పించింది. విగ్రహాన్ని తీసుకొచ్చి ప్రతిష్ఠించి దేవాలయం నిర్మించారు. ఆ విగ్రహాన్ని తీసి ప్రస్తుతం గ్రామ శివారులో ఉన్న గుట్టపైన ప్రతిష్ఠించారు. స్వామివారు నీటి బుగ్గలో దొరక డంతో బుగ్గ వేంకటేశ్వర స్వామిగా ప్రచారంలోకి వచ్చిందని పలువురు పేర్కొన్నారు. పెద్దపల్లి దేవాలయ చరిత్రను ప్రముఖ కవి కపిలవాయి లింగమూర్తి రచించిన చక్రతీర్థంలో బుగ్గ వేంకటేశ్వర స్వామి ప్రస్థానం ఉంది. ఈ ఆలయంలో తిరు వెంగలాచార్యులు దీపం వెలిగించినట్లు చరిత్ర చెబుతోంది.

## చంద్రయాన్–3 విజయం ప్రపంచానికి స్ఫూర్తి



అరుణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

కందనూలు :చంద్రయాన్–3 విజయంతో భారత్, ప్రపంచ దేశాలకు స్ఫూర్తినిస్తుందని ఫిజిక్స్ ఫ్యాకల్టీ, కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ కళావేదిక ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కొయ్యల గూడెం ప్రకాశం డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన జాతీయ తెలుగు సాహిత్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కవి అరుణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. సాహిత్యం పరంగా తనని ప్రోత్సహిస్తున్న కత్తి మండ ప్రతాప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బోయి భీమన్న, జాషువా, కాళోజీ, అలిశెట్టి ప్రభాకర్ మహాకవుల స్ఫూర్తి తో ఆధునిక సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా సమాజహితం, సామాజిక చైతన్యం కోసం కవిత్వం రాయాలన్నారు. చంద్రయాన్–2 లో విక్రమ్ ల్యాండర్ పనితీరు విఫలమైన, మళ్ళీ పట్టుదలతో శాస్త్రవేత్తలు చంద్రయాన్ –3 విజయంతో విక్రమ్ ల్యాండర్‌ను చంద్రుని ఉపరితలం పై గర్వంగా నిలబెట్టారని, ఆ స్ఫూర్తితో అబ్దుల్ కలాం కలలుగన్న అభివృద్ధి భారతాన్ని విద్యార్థులు నిర్మించాలని కోరారు. అనంతరం అరుణ్‌కుమార్‌ను సత్కరించారు.

## ప్లాస్టిక్‌ను నివారించి, పర్యావరణాన్ని కాపాడాలి

కందనూలు: జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పెయింటింగ్, కవితల పోటీలు, ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడారు. ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, అదే మాదిరి ఎలక్ట్రానిక్ పరికరాల వేస్టేజీని కూడా నివారించాలన్నారు. జల కాలుష్యాన్ని తగ్గించి, జీవరాశులను కాపాడాలని చెప్పారు. అంతేకాకుండా వాయు, జల కాలుష్యాన్ని నిర్మూలించి ప్రతి ప్రాణి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను డీఈఓ గోవిందరాజులు అభినందించారు.

**విజేతలు వీరే..**

పెయింటింగ్ విభాగంలో కేజీబీవీ పదర విద్యార్థిని ప్రత్యూష, కేజీబీవీ బిజినేపల్లి విద్యార్థిని పావని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అచ్చంపేట విద్యార్థిని నస్ర నిలిచారు. కవితల పోటీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల అచ్చంపేట విద్యార్థిని భార్గవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనచర్ల విద్యార్థిని దీపిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిపల్లి విద్యార్థిని అనూష, ఉపన్యాస పోటీల్లో కేజీబీవీ చారకొండ విద్యార్థిని వరలక్ష్మి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాయినిపల్లి విద్యార్థి మహేష్,సెయింట్ జోసెఫ్ హైస్కూల్ కొల్లాపూర్ విద్యార్థిని యశస్విని, పాటల పోటీల్లో కేజీబీవీ లింగాల విద్యార్థిని స్వాతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్ ధరణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపల్లి విద్యార్థిని బాలామణి విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఈ నెల 28న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పాఠశాల ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి, నిరంజన్, మురళీధర్ రావు, చాంద్ పాషా, నాగేందర్, శ్రీనివాసులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయికి వెన్నచర్ల విద్యార్థి ఎంపిక



దీపిక

పెద్దకొత్తపల్లి: స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ సందర్భంగా సైన్స్, పద్య పోటీ, డ్రాయింగ్ పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. వెన్నచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏ దీపిక ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గెస్టు టీచర్ రాజశేఖర్‌రావు తెలిపారు. ఫిబ్రవరి 28 సైన్స్ దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో సన్మాన కార్యక్రమానికి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజులు, సైన్స్ అధికారి కృష్ణారెడ్డితో పాటు ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, ఎంపీటీసీ రవికుమార్, మాజీ సర్పంచ్ రాధాబాలస్వామి, భాస్కర్‌రెడ్డి, చిరంజీవిలు విద్యార్థినిని అభినందించారు.

### నల్లమలవాసి ఎంపిక

అమ్రాబాద్: నాగర్‌కర్నూల్‌జిల్లా అమ్రాబాద్ మండలం మాదవానిపల్లి గ్రామానికి చెందిన చెవ్వ రఘుపతిరావు ఈ నెల 15 నుంచి 19వ తేది వరకు నేపాల్ రాజధాని ఖాట్మాండ్‌లో నిర్వహించే వరల్డ్‌ఫోరం సదస్సుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన యాక్షన్ ఎయిడ్ ఫోరంకు కృతజ్ఞతలు తెలిపారు.

## సభ్యత్వ నమోదు ప్రారంభం



సభ్యత్వం నమోదు చేస్తున్న జిల్లా బాధ్యులు

కందనూలు: తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా విభాగం ప్రాథమిక సభ్యత్వ నమోదును సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. రాజశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి బగవేణి నరసింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి. చంద్రశేఖర్‌కు సభ్యత్వ నమోద రశీదును అందించారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఎం. మధుసూదన్ రెడ్డి, ఎస్‌టీఓ రాజు గౌడ్, డిప్యూటీ తహసీల్దార్లు ఎండీ ఖాజా, రామ్మోహన్, సంజీవ, కే.రవీందర్ రెడ్డి, మహమ్మద్ యూనిస్, తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు అవగాహన సదస్సు



తాడూరు: మండలంలోని ఇంద్రకల్‌లో సోమవారం కేవీకే రావేఫ్ విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మ్యాప్, ట్రాన్సెక్ట్‌వాక్ వనరుల పటం, కాలక్రమం మాట్రిక్స్, పీఆర్‌ఏ పద్ధతులను రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బి రాజశేఖర్, ఎస్ఎంఎస్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, రైతులు, విద్యార్థినులు శ్రీలక్ష్మీరెడ్డి, శిరీష, శివతరుణ, స్వాతి, వర్షిత ఉన్నారు.

### ఉమ్రా యాత్రికులకు సన్మానం



కందనూలు: జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ఉమ్రాయాత్రకు వెళ్తున్న ముస్లింలను సోమవారం పట్టణంలోని జామే మసీద్‌లో సన్మానించారు. కార్యక్రమంలో మత పెద్దలు హబీబ్ ఖాన్, జామా మసీద్ ఇమామ్ అబ్దుల్ హక్, మహమ్మద్ ఇబ్రహీం , జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్, ముసావిరత్ కమిటీ బాధ్యులు తదితరులు ఉన్నారు.

### ఘనంగా పోషమ్మ బోనాలు

కొల్లాపూర్: పట్టణంలోని పోషమ్మ దేవత బోనాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను మామిడి, వేప తోరణాలతో అలంకరించారు. మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రంగదాసువీధి, ఆర్టీసీ బస్‌డిపో పక్కన, 16వ వార్డులో, వరిదేల చెరువు కట్టకింద, ఎస్సీ బాలుర హాస్టల్ సమీపంలో ఉన్న పోషమ్మ దేవాలయాలు భక్తులతో కిటకటలాడాయి. అంతకుముందు ఆదివారం రాత్రి కోట మైసమ్మ అమ్మవారికి రైతు సంఘాల ఆధ్వర్యంలో బోనం సమర్పించారు.

### వేరుశనగకు గిట్టుబాటు ధర కల్పించాలి

అచ్చంపేట రూరల్: రైతులు పండించిన వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో రైతులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దేశ్యానాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండించిన వేరుశనగను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌తో దురుస ప్రవర్తన సరికాదన్నారు. సీపీఎం నాయకులు మల్లేష్, శంకర్ నాయక్, కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

### నేడు బహిరంగ సభ

వెల్దండ: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 13న నల్గొండలో బహిరంగ సభ నిర్వహిస్తునట్లు మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కృష్ణానది జలాలను కాపాడుకునేందుకు సభను ఏర్పాటు చేశారని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారని పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, హన్మంత్‌నాయక్, నిరంజన్, ప్రభాకర్, రవికుమార్‌గౌడు, శ్రీను, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

### హెచ్‌ఎంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం

కోడేరు: మండల కేంద్రంలోని బాలికల, బాలుర ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులు హోంవర్కు చేయలేదని గోడకుర్చీ వేయించారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని పిల్లలకు ఎందుకు గోడకుర్చీ వేయించావని ఉపాధ్యాయుడిని ప్రశ్నించారు. కొందరి విద్యార్థులకు కాళ్లు పట్టేయడంతో స్థానికంగా ఉన్న క్లినిక్‌లో చూపించారు. ఈ విషయంపై ఉపాధ్యాయుడు రాంచంద్రయ్యను వివరణ కోరగా తాను మాలలో ఉన్నానని ఎవరిని కొట్టలేదు, తిట్టలేదని వివరించారు. రెండు నిమిషాల పాటు విద్యార్థులకు గోడకుర్చీ వేయించాలనని తెలిపారు.

### ఫ్లెక్సీల తొలగింపు

కొల్లాపూర్: పట్టణంలోని పలు జంక్షన్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సోమవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతుండడంతో ఫ్లెక్సీలు తొలగించనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.

### జర్నలిస్టులపై ఎస్పీకి ఫిర్యాదు

నాగర్‌కర్నూల్: సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న జర్నలిస్టులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పాలెం గ్రామానికి చెందిన గోవింద్‌రాగరాజు, స్టార్‌రాజు, పాదాలమల్లిఖార్జున్, అక్రమ్‌లు ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌కు ఫిర్యాదు చేశారు. ఇద్దరు వ్యక్తులు వారి పత్రికలలో తప్పుడు వార్తలు ప్రచురితం చేస్తున్నారని వివరించారు. ఓ హత్య కేసు, గంజాయి ముఠాతో తమకు సంబంధం ఉన్నట్లు అసత్య వార్తలు రాశారని పేర్కొన్నారు. విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

### పోస్టర్ల విడుదల



కల్వకుర్తిరూరల్: ఈనెల 16న నిర్వహించనున్న గ్రామీణ భారత్ బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శివశంకర్ విడుదల చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయ్యిందన్నారు. బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పరుశరాములు, శ్రీనివాసులు, జగన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**కరపత్రాలు..**

వ్యవసాయ మార్కెట్‌లో భారత్‌బంద్‌కు సంబంధించి కరపత్రాలను అఖిల భారత కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి ఆవిష్కరించారు. బంద్‌లో రైతులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు, మల్లయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గంధోత్సవం

మన్ననూర్: గ్రామంలో నాసర్ మహమ్మద్ గంధోత్సవం రెండు రోజులుగా భక్తిశ్రద్ధలతో కొనసాగింది. సోమవారం రాత్రి మహిళల కోలాటం, చెక్క భజన, గొబ్బెమ్మ ఆట పాటలతో కార్యక్రమం నిర్వాహించారు. అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రణిత, సంబు శోభ, సుజాత గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికులకు కూలి చెల్లించండి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

తెలకపల్లి: గత సంవత్సరం పంచాయతీ కార్మికులు నర్సరీలో చేసిన పనికి కూలి చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మహేశ్ కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ భాస్కర్‌కు ఆయన కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలలో పంచాయతీ కార్యదర్శి, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఏపీఓలు గ్రామ పంచాయతీ కార్మికులతో నర్సరీ పనులు చేయించుకున్నారని వివరించారు. సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు కూలి చెల్లించలేదని పేర్కొన్నారు. వెంటనే కూలి డబ్బులు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వారం రోజుల్లో మాకు కూలి డబ్బులు చెల్లించకుంటే ఈజీఎస్ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు విజయ్‌గౌడ్, కార్మికులు రాములు, లక్ష్మయ్య, మైసమ్మ, బక్కయ్య, ప్రమీల, శివరాం గౌడ్ పాల్గొన్నారు.

## దిమ్మెను కూల్చిన దుండగులను గుర్తించాలి



ఫిర్యాదు చేస్తున్న బీఎస్పీ నాయకులు

తెలకపల్లి: మండలంలోని దాసుపల్లిలో నిర్మించిన బీఎస్పీ దిమ్మెను కూల్చిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆపార్టీ మండల అధ్యక్షుడు శివశంకర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల నాయకులు గ్రామానికి చేరుకుని దిమ్మెను పరిశీలించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌తో దిమ్మెను ధ్వంసం చేశారని ఆరోపించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మహిళా కన్వీనర్ సృజన, కల్యాణ్, రాంచందర్, బాలనాగయ్య, సాయిబాబు, శివుడు, రాజేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల కుటుంబాలను ఆదుకోవాలి

కొల్లాపూర్ రూరల్: నల్గొండ జిల్లా భువనగిరి గురుకుల కళాశాలలో మృతి చెందిన భవ్యశ్రీ, వైష్ణవి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థినులు వత్తిడితో చనిపోతున్న ప్రభుత్వం పట్టించకోకపోవడం దారుణమన్నారు. అన్ని కళాశాల, పాఠశాలలో సైకాలజిస్టు ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట్ ఎస్సీ గురుకుల కళాశాలో విద్యార్థిని ఆత్మహత్య ఎంతో బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతమంది విద్యార్థులు చనిపోతే ప్రభుత్వం స్పందిస్తుందని ప్రశ్నించారు. బాధిత ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో దండోరా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వంపై ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దండోరా నాయకులు ఉన్నారు.

## సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన



పెద్దకొత్తపల్లిలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ కుర్మయ్య

పెద్దకొత్తపల్లి: పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో సైబర్ నేరాలపై ప్రజలకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కుర్మయ్య మాట్లాడుతూ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను గుర్తుతెలియని వ్యక్తులకు చెప్పొద్దన్నారు. అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయొద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రాంచంద్రయ్య, కానిస్టేబుల్ నరేష్, కల్యాణ్ పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

కల్వకుర్తిరూరల్: రైతులకు అండగా సీపీఎం పార్టీ ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆంజనేయులు అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌ను సీపీఎం నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఆందోళనకు గల కారణాలను వేరుశనగ రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధరలు విషయంలో ట్రేడర్లు, మిల్లుల యాజమాన్యం, మార్కెట్ సెక్రెటరీలతో జరిగిన చర్చల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు విశ్రాంతి గది ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు వేరుశనగను పరిశీలించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లయ్య, శ్రీనివాసులు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

### సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

చారకొండ: సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తునట్లు తహసీల్దార్ కేసీ ప్రమీల అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజావాణికి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ విద్యాధరి, ఎంపీడీఓ వెంకటేష్, వీఎల్ఓ మధర్, సీహెచ్‌ఓ బుచ్చయ్య, ఏఈఓలు తదితరులు ఉన్నారు.

### సీసీ రోడ్ల పరిశీలన

లింగాల: మండలంలోని అవుసలికుంటలో సోమవారం నాణ్యత కంట్రోల్ బృందం సభ్యులు సందర్శించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో నిర్మాణం చేసిన సీసీ రోడ్ల నాణ్యత ప్రమాణాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బెన్సన్, ఇంజనీర్ కిషన్‌సింగ్, కృష్ణారావు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య, మాజీ సర్పంచు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### మల్లురవికే టికెట్ ఇవ్వాలి

కందనూలు: ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లురవికే నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు భగవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి మల్లు రవి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.

### చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ




చారకొండ: చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తున్నామని వైద్యురాలు భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని జూపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు విటమిన్ ఏ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విటమిన్ ఏ ద్వారా పిల్లలకు కంటి చూపు మెరుగవుతుందన్నారు. ఈ నెల 16 వరకు కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కళమ్మ, అంగన్‌వాడీ నారాయణమ్మ, ఆశావర్కర్లు వలీయా, సనా తదితరులు ఉన్నారు.

### ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం

కల్వకుర్తిరూరల్: ప్రజారంజక బడ్జెట్‌పై ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయతి ఆశాదీప్‌రెడ్డి అన్నారు. సోమవారం తాండ్రలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ లోటు రూ.5944 కోట్లు ఉన్నప్పటికి ప్రభుత్వం ఇచ్చిన హామీ వరకు ఆరు గ్యారంటీల అమలు కోసం రూ.53వేల కోట్లు కేటాయించిందన్నారు. వచ్చే నెల నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 కే సిలిండర్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు.

### విద్యార్థులకు అభినందన



తెలకపల్లి: ఈ నెల 9,10,11 తేదీలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్టులో మండలంలోని ఆలేరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు లావణ్య, బాలకిషన్ రావు, దేవరాజు, జయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ఎన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు వాకిటి శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2003–04 సంవత్సరానికి బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి రూ. 23 వేలు ఆర్థికసాయం అందజేశారు. మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాజేందర్‌గౌడ్, పెద్ద మల్లయ్య, పురుషోత్తం, రాజశేఖర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీడీఓ బదిలీ

వెల్దండ: ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న పి. శ్రీనివాసులు వనపర్తి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం వనపర్తిలో ఎంపీడీఓగా బాధ్యతలు చేపడుతానని ఆయన పేర్కొన్నారు.